# పత్రికా ప్రకటన

తేది. 06.04.2018.

## సెల్‌ఫోన్ స్నాచింగ్ మరియు బైకు దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు నిందితుల అరెస్ట్

***వారి వద్దనుండి సుమారు రూ.1 లక్ష విలువైన చోరీ సొత్తు స్వాధీనం***

***విజయవాడ నగరంలోని పెనమలూరు-1, మాచవరం-3 పోలీస్‌స్టేషన్‌లలో మొత్తం-4 దొంగతనం కేసులు***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు స్నాచింగ్‌కు పాల్పడే నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది. 05.04.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ చుట్టుగుంట సెంటర్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు విజయవాడ నగరంలో పెనమలూరు, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో స్నాచింగ్ మరియు బైకు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో వీరిలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు నలుగురు జువైనల్స్‌ను అదుపులోకి తీసుకొని, వారి వద్దనుండి సుమారు రూ.1 లక్ష విలువ చేసే ఒక సెల్‌ఫోన్ మరియు మూడు బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

### అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :

1) విజయవాడ, తాడిగడపకు చెందిన షేక్ మజీద్ (20)
2) విజయవాడ, తాడిగడపకు చెందిన అగ్ని హేమంత్ నాగ సాయి(19)

మరియు నలుగురు జువనైల్స్

అరెస్ట్ చేసిన నిందితుల్లో షేక్ మజీద్ మరియు అగ్ని హేమంత్ మరియు మరో నలుగురు జువైనల్స్ చిన్ననాటి స్నేహితులు. చిన్న వయసు నుండి మద్యం ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడిన ఆరుగురు నిందితులు జల్సాలు చేయడానికి దొంగతనాలను మార్గంగా ఎంచుకున్నారు. ఈ క్రమంలో ఆరుగురు కలసి రాత్రి సమయంలో మోటారు సైకిళ్ళపై సంచరిస్తూ పార్కింగ్ చేసిన మోటారు బైక్‌లను మారు తాళాలతో దొంగిలించడం మరియు సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ వెళ్ళే వ్యక్తులను ఎంచుకుని, మోటారు బైక్‌లపై వచ్చి అకస్మాత్తుగా వారి చేతుల్లో ఉన్న సెల్‌ఫోన్‌లను దొంగిలించడం జరిగింది.

--xx--